***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : **27 జూలై, 2022.**

## అరెస్టులకు ఖండన

నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం గ్రామం పరిధిలో గ్రీన్‌కో విద్యుత్ కంపెనీ ఏర్పాటు వలన భూములు కోల్పోయిన రైతులను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు పిన్నాపురం వెళ్తున్న సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శితో సహా 50 మందిని అరెస్టు చేయడాన్ని వామపక్షాలు ఖండిస్తున్నాయి. రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, అక్రమ అరెస్టులు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

గ్రీన్‌కో కంపెనీ పిన్నాపురం గ్రామ పరిధిలో సోలార్, పవన, పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టును 6,000 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్నది. దీనివల్ల భూములు కోల్పోతున్న రైతులకు, వ్యవసాయ కూలీలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం, పునరావాసం అమలు చేయడం లేదు. బాధితులైన రైతుల నుండి సమాచారం తెలుసుకునేందుకు వెళ్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్, రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి పాణ్యం, నందివర్గం గోస్పాడు పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించారు. రైతుల పక్షాన నిలవాల్సిన ప్రభుత్వం, పోలీసు అధికారులు గ్రీన్‌కో కంపెనీకి కొమ్ము కాయడం గర్హనీయం. ఆ గ్రామానికి ఎవరినీ వెళ్ళనీయకుండా నిర్బంధించడం, నిర్వాసిత రైతులను కలవడానికి వెళ్తున్న వారిపై నిర్బంధం ప్రయోగించడం అప్రజాస్వామికం. ప్రతి నిరసనకు, పరిశీలనకు కూడా ఆస్కారం ఇవ్వకుండా అడ్డుకుంటున్న ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తున్నాము. ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు ఈ నిర్బంధాన్ని ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

అరెస్టు చేసిన నాయకులను, కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని, భూములు కోల్పోయిన రైతులు, వ్యవసాయ కూలీలకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా చింతూరులో గిరిజన కార్యకర్తలను అకారణంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నాము. వరద సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వారిని ఆటంకపరుస్తూ అరెస్టు చేయడం దుర్మార్గం.

(వి.శ్రీనివాసరావు)
సిపిఐ(యం)

(కె.రామకృష్ణ)
సిపిఐ

(వై.సాంబశివరావు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(జాస్తి కిషోర్‌బాబు)
సిపిఐ(యంఎల్)

(కాటం నాగభూషణం)
యంసిపిఐ(యు)

(యన్.మూర్తి)
సిపిఐ(యంఎల్) లిబరేషన్

(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

(బి.ఎస్. అమర్‌నాథ్)
యస్‌యుసిఐ(సి)

(పి.వి.సుందరరామరాజు)
ఫార్వర్డ్‌బ్లాక్

(జానకి రాములు)
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ